కొనసాగుతున్న రుణమాఫీ సర్వే

డీఏవో దోమ ఆదిరెడ్డి

పెద్దపల్లి, ఆగస్టు30: జిల్లాలో రైతు రుణమాఫీ సర్వే కొనసాతుందని డీఏవో దోమ ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 750 దరఖాస్తులను పరిశీలించి యాప్‌లో నమోదు చేశామని తెలిపారు. జిల్లాలోని 54 రైతు వేదికలతో పాటు గ్రామాల్లో వ్యవసాయాధికారులు కుటుంబ సభ్యుల ధ్రువీకరణకు సం బంధించిన సర్వే చేస్తూ వివరాలను యాప్‌లో నమో దు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో రుణమాఫీకి సం బంధించిన 15, 116 దరఖాస్తులు రాగా, అందులో కుటుంబ సభ్యుల ధ్రువీకరణకు సంబంధించినవి 11,649 దరఖాస్తులు, ఆధార్ పేరు సవరణకు సం బంధించినవి 3467 దరఖాస్తులున్నాయని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణకు సంబంధించి వ్యవసాయ అధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. ఆధార్ పేరు సవరణలు బ్యాంకర్స్ లాగిన్‌లలో సరి చేస్తారని చెప్పారు. మంగళవారం –శుక్రవారం వరకు ఈ నాలుగు రోజుల్లో జిల్లాలో 2200 దరఖాస్తులను పరిశీలించి యాప్‌లో నమోదు చేశారు. రుణమాఫీకి సంబంధించిన సర్వే కోసం వస్తున్న వ్యవసాయాధికారులకు రైతులు సహకరించాలని కోరారు. పట్టాపాస్ పుస్తకం, బ్యాంక్ పాస్ పుస్తకం, రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులను రైతులు అందుబాటులో ఉంచుకోని వ్యవసాయాదికారులకు జిరాక్స్ ప్రతులను అందించాలన్నారు. ప్రభుత్వం 3 దశల్లో 51, 393 మంది రైతులకు రూ.375. 58 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

కమాన్‌పూర్, ఆగస్టు 30 : రుణమాఫీ జాబితాల్లో పేర్లు లేని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏవో గిరి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు ఉన్నారు.

ఆదివారంపేటలో..

రామగిరి, ఆగస్టు 30: మండలంలోని ఆదివారంపేటలో రైతుల నుంచి రుణమాఫీ దరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని బ్యాంకులలో రుణాలు తీసుకున్న రైతులు రేషన్ కార్డు లేనివారు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, ఇతర ధ్రువీకరణ పత్రాలను మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్‌కు అందజేశారు. వాటిని రుణ మాఫీ ఆప్‌లో అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో అరవింద్, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

రుణ మాఫీ యాప్ నమోదుకు గ్రామాల వారీగా షెడ్యూల్

ఓదెల, ఆగస్టు 30: పంట రుణ మాఫీ పథకంలో రేషన్ కార్డు లేని లబ్దిదారుల వివరాలను ప్రత్యేక ఆప్‌లో నమోదు చేసుకోవడానికి గ్రామాల వారీగా షెడ్యుల్‌ను వ్యవసాయాధికారి భాస్కర్ ప్రకటించారు. మండలంలో 998మంది రైతులు రేషన్ కార్డు లేని వారీగా గుర్తించినట్లు తెలిపారు. సంబంధిత దరఖాస్తు ఫారంతో నమోదు చేయించుకోవాలని కోరారు. 31న పొత్కపల్లి రైతు వేదికలో పొత్కపల్లి, శానగొండ, జీలకుంట, రూపునారాయణపేట, సెప్టెంబర్ 2న గుంపుల రైతు వేదికలో గుంపుల, గూడెం, ఇందుర్తి, బా యమ్మపల్లి, 3న కొలనూర్ రైతు వేదికలో కొలనూర్, గోపరపల్లి, హరిపు రం, ఉప్పరపల్లి,4న గుండ్లపల్లి రైతు వేదికలో గుండ్ల పల్లి, పిట్టల ఎల్లయ్యపల్లె, మడక, కనగర్తి గ్రామాల రైతులు వినియోగించుకోవాలని కోరారు.

ఎన్టీపీసీలో ముగిసిన జోనల్ లెవెల్ ఎస్‌జీఎఫ్ పోటీలు

జ్యోతినగర్, ఆగస్టు 30: ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ నెల 28 నుంచి ప్రారంభమైన రామగుండం జోనల్ స్థాయి 68వ ఎస్‌జీఎఫ్ ఆట పోటీలు శుక్రవారంతో ముగిశాయి. మూడు రోజుల పాటు అథ్లెటిక్స్ మొదలగు క్రీడా పోటీల్లో గెలుపొందిన బాల బాలికల్లో గెలుపొందిన క్రీడాకారులకు జోనల్ సెక్రటరీ లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శోభారాణి, పీఈడీలు బహుమతులు అందజేశారు. ఉమ్మడి రామగుండం మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య పాల్గొని విజేత క్రీడాకారులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు..!

మంథని, ఆగస్టు 30: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల ప్రభుత్వ స్థలంలో కొంత మంది అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బస్టాండ్‌కు అతి సమీపంలో ఉన్న ఈ ప్రభుత్వ భూమిలో గోబర్ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు గతంలో పంచాయతీ పాలకవర్గం కేటాయించింది. ఈ గోబర్ గ్యాస్‌ను పట్టణంలో నివసించే వారికి అందించాని కార్యక్రమాన్ని రూపొందించినా సఫలీకృతం కాలేదు. దీంతో గోబర్ గ్యాస్ ప్లాంట్ పనులు ప్రారంభంలోనే నిలిచి పోయాయి. ప్లాంట్‌కు కేటాయించిన ప్రభుత్వ భూమిలో దాదాపు 20 ఏళ్ల క్రితం ముక్క వీర రాఘవులు మంథని సర్పంచ్‌గా ఉన్న సమయంలో అప్పటి పాలకవర్గం ఒక్కో ప్లాట్ తీసుకునేందుకు తీర్మానించి కేటాయించుకున్నారు. మరి కొంత మంది పంచాయతీ 11 నెలల అగ్రిమెంట్

ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణం

కింద తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు లీజ్‌కు తీసుకొని పక్కా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. మరికొంత మంది ఖాళీగా ఉన్న భూమిని కబ్జా చేసుకొని స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ఏరియాలో గుంటకు రూ. 35లక్షల వరకు ధర పలుకుతుండగా ఇక్కడ ఖాళీగా ఉన్న భూములపై అక్రమార్కుల కన్ను పడుతున్నది. ఈ నేపథ్యంలో బస్టాండ్ సమీపంలో ఉన్న ఈ ప్రభుత్వ భూమిలో ఖాళీగా ఉన్న స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టాడు. ప్రభుత్వ స్థలం కబ్జా, అక్రమ నిర్మాణంపై పట్టణానికి చెందిన పలువురు మున్సిపల్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపి వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ ఇన్‌చార్జి టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్‌ను వివరణ కోరగా అక్రమ కట్టడాలపై మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు వచ్చిన వెంటనే పనులు నిలిపి వేయించామని, పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామని పేర్కొన్నారు.

కుల వివక్ష చూపితే చర్యలు

కమాన్‌పూర్, ఆగస్టు 30 : కుల వివక్ష చూపితే చర్యలు తప్పవని రెవన్యూ, పోలీసు శాఖ అధికారులు హెచ్చరించారు.మండలంలోని గుండారంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జంపయ్య, కానిస్టేబుల్ వెంగళ శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు అంబటి కనుకయ్య, రామచంద్రం, సీఆర్పీ తణుకు ప్రభాకర్, ఆవునూరి రాజయ్య, దామెర గట్టయ్య, నందం పాల్గొన్నారు.

యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 30: ఆలిండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరిఖని టూ టౌన్ ఎస్సై షరీఫ్ మాట్లాడారు. పౌర హక్కులకు ఎవరు భంగం కలిగించినా చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో నాయకులు గూడ సమ్మయ్య, బూడిద సమ్మయ్య, మేకల సురేష్, కాశిపేట సంతోష్, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

గంగారంలో..

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు30: గంగారం లో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శంకర్, ఎంపీడీవో రామ్మోహనాచారి, ఆర్ఐ లు రాజేందర్, అజీమ్, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు , దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

పాఠశాలలో వన మహోత్సం

ఓదెల, ఆగస్టు 30: కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో శుక్రవారం వన మహోత్సవంనిర్వహించినట్లు హెచ్ఎం నిట్టూరి యేసుదాస్ తెలిపారు. పాఠశాల అవరణలో 120 మొక్కలు నాటారు. 110విద్యార్థులకు మొక్కల సంరక్షణ బాధ్యతను అప్పగించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పెద్దపల్లి, ఆగస్టు30: వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని, ప్రజలు తమ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ సూచించారు. డ్రై డే.. ప్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 14, 22వ వార్డుల్లో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందితో కలిసి కమిషనర్ పర్యటిం చారు. పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టుపక్కల వర్ష పు నీరు, పిచ్చిమొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. కౌన్సిలర్లు షాహీదా సాబీర్ ఖాన్, ఉప్పు స్వరూప రాజు ,వార్డు ఆఫీసర్లు దిలీప్, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పె క్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, జవా న్లు శ్రావణ్, చిన్న, కరుణాకర్, వేణు, మెప్మా ఏడీ ఎంసీ మౌనిక, ఆర్పీలు వనజ, సరిత తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కలిపిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్

రూ. 5వేల జరిమానా..

రంగంపల్లి హైవే రోడ్డుపై చెత్త వేసిన ఓ కారు షోరూం యాజమాన్యానికి రూ. 5వేలు జరిమానా విధించినట్లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ తెలిపారు. దుకాణ యజమానులు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకొని చేత్తను అందులో వేసి, మీ వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు.

కమిషనర్‌కు ఫిర్యాదు

మంథని, ఆగస్టు 30: ట్రేడ్ లైసెన్స్‌లు లేని వైన్స్ షాపులు, బార్లపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్, నాయకులు బాబు రవి కోరారు. ఈ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జునస్వామికి శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. మంథని మున్సిపల్ పరిధిలో వైన్స్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులు మున్సిపాలి నుంచి ఎలాంటి ట్రేడ్ లైసెన్స్ అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారన్నారు. లిక్కర్ వ్యాపారుల నుంచి ఫీజులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి ట్రేడ్ లైసెన్స్ అనుమతులు లేని వైన్స్ షాపులు , బార్‌అండ్‌రెస్టారెంట్లపై చర్యలు తీసుకోవాలన్నారు.

రాజన్నను దర్శించుకున్న దాసరి దంపతులు

పెద్దపల్లి, ఆగస్టు30: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి – పుష్పలత దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజన్నకు కోడె మొక్కలు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రాథమిక చికిత్స కేంద్రాలు బంద్

జూలపల్లి, ఆగస్టు 30 : మండలంలోని ప్రాథమిక చికిత్స కేంద్రాల బంద్ రెండో రోజూ కొనసాగింది. 52 మంది ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రథమ చికిత్స అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల వైద్యులపై అధికారులు దాడులు చేయడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అక్రమంగా కేసులు పెడుతూ, దవాఖానలపై దాడులు చేయడం మానుకోవాలని వారు పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు శిక్షణ ఇచ్చి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల అందించడానికి కృషి చేయాలని ఆర్ఎంపీలు, పీఎంపీలు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ గౌరవాధ్యక్షుడు ఐల రాజిరెడ్డి, పెద్దపల్లి డివిజన్ ప్రెసిడెంట్ మూమ్మాడి సత్యం, మండల అధ్యక్షుడు చిగురు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పోతు రాజయ్య, ప్రధాన కార్యదర్శి ఆవుల పోశాలు, కోశాధికారి పోతు రాజేశం పాల్గొన్నారు.

దాడుల ఆపాలని వినతి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 30: పీఎంపీ, ఆర్ఎంపీలపై ఆంక్షలు విధించడం సరికాదని, సీఎం రేవంత్‌రెడ్డి వైఖరి మార్చుకోవాలని కోరుతూ శుక్రవారం పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణరావుకు అసోసియేషన్ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు ఆపే వరకు ఆరు రోజుల పాటు వైద్య సేవలు పూర్తిగా బంద్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల నిరసన

ముత్తారం, ఆగస్టు 30: మండలంలోని ఆర్ఎంపీ, పీఎంపీలు శుక్రవారం నిరసన తెలిపారు. క్లీనిక్‌లపై అధికారులు దాడిని నిరసిస్తూ వారం గ్రామంలో బంద్ పాటించనున్నారు. తమపై దాడులకు నిరసనగా బంద్ పాటిస్తున్నుట్ల తెలిపారు. ఇక్కడ చారి, సదానందం, స్వామి, సంపత్, లింగచారి, రాజయ్య, విద్యాసాగర్ పాల్గొన్నారు.

హెచ్ఎంలకు శిక్షణ

మంథని, ఆగస్టు 30: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు హెచ్ఎంలకు మండల నోడల్ అధికారి హరిప్రసాద్, కాంప్లెక్స్ హెచ్ఎం సురేశ్ కుమార్, శ్రీలత ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అకడమిక్ మానిటరింగ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పీఎం షేక్ మాట్లాడారు. తెలుగు, ఆగ్లం, గణితంలో విద్యార్థులను నిర్ణీత స్థాయిలో ఉంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎస్ఏఎస్–2024 పరీక్షకు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు మల్లన్న, సుప్రజ, రాధిక పాల్గొన్నారు.

కాంప్లెక్స్ సమావేశం

ముత్తారం, ఆగస్టు 30: ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం లక్కారం జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు, సబ్జెక్టు మీద అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

ముత్తారం, ఆగస్టు 30: శాంతి భద్రతల పరిరక్షణకు కృషికి చేస్తన్న పోలీసుకు ప్రజలు సహకారం అందించాలని ఎస్ఐ గోపతి నరేశ్ కోరారు. ముత్తారం ఠాణాలో శుక్రవారం ఆయన మాట్లాడారు. అక్రమ దందాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికడుతామని చెపారు. ప్రజలు ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని కోరారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ కొనసాగిస్తూనే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. శాంతియుత వాతావరణంలో గణేశ్ నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని, విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ స్టేషన్లో అనుమతి పొందాలని సూచించారు. ఇక్కడ ఏఎస్ ఐ వీరస్వామి, సిబ్బంది అశోక్ , విజయ్ , సంతోష్ , రాజు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక

ముత్తారం, ఆగస్టు 30: ఉపాధి హామీ పనులపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మా గాంధీ 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి కొమురయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మండలంలోని 14 పంచాయతీల్లో 2023 మార్చి 1నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు ఈ నెల 22 నుంచి 29 వరకు తనిఖీలు నిర్వహించాయి. గ్రామాల్లో సభలు పూర్తి చేసిన అనంతరం ప్రజావేదిక ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 5.90 కోట్ల పనులు చేపట్టగా, పూర్తి స్థాయిలో చెల్లింపులు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. పని ప్రదేశంలో కూలీ మస్టర్లపై సంబంధిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం, కొలతల్లో తేడా, కూలీల సంతకాలు, హాజరు లేకుండా వేతనాల చెల్లింపులు, మస్టర్ల హాజరు గణన లెక్కింపుల్లో తప్పిదాలు, పని ప్రదేశాల్లో తేడా వంటి తప్పిదాలపై రూ.77,500 రికవరీకి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ ఏపీడీ కే సత్యనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ గణేశ్, టీ శరత్ కుమార్, ఎంపీడీవో ఎం సురేశ్, ఎంపీవో నరేశ్, ఏపీవో దయామణి, పీఆర్ఏఈ వరలక్ష్మి, టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 30: గర్రెపల్లి జడ్పీహెచ్ఎస్ లో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా వై మహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా జీ కోటేశ్వర్‌రావు, మండల అసోసియేట్ అధ్యక్షుడుగా సీహెచ్ శివశరణ, మహిళా ఉపాధ్యక్షురాలిగా కే. సమత, మండల కార్యదర్శిగా కుమారస్వామిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రవినందన్ వ్యవహరించారు.

సీనియర్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

మంథని, ఆగస్టు 30: సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ పల్కల సురేందర్‌రెడ్డిని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రవారం సన్మానించారు. సుల్తానాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న సురేందర్‌రెడ్డి ఇటీవల జరిగిన బదిలీల్లో మంథనికి బదిలీపై రాగా ఆయనను మర్యాద కలిసి సన్మానించారు. కార్యక్రమంలో సీఈవో అశోక్‌కుమర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ విడుదల

మంథని, ఆగస్టు 30: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఏఐ కో–ఆర్డినేటర్ సుమలత, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ కుమార్, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఆనంతరం ఏఐ కోఆర్డినేటర్ సుమలత మాట్లాడుతూ.. వివిధ కారణాలతొ పాఠశాల మాని వేసిన విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగస్తులు, అంగన్‌వాడీలు, వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని 10వ తరగతి, ఒకే సంవత్సరంలో ఇంటర్ విద్యను పూర్తి చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో లేదా, ఫోన్ నెంబర్ 9959526990లో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

అమ్మబడును

★కరీంనగర్ టవర్‌కు 1 కి.మీ దూరంలో బొమ్మకల్ వెళ్ళే రోడు గోదావరిఖని–హైదరాబాద్ హైవే దగ్గర వరహాస్వామి గుడి వద్ద కృష్ణానగర్ చౌరస్తాలో 20 గజముల షట్టర్ షాపులు అమ్మబడును. సెల్: 95736 10777, 70590 68888.
NTK-325564

పేరు మార్చబడినది

నేను, **సందవేణి మహేష్** S/o. **కొమురయ్య,** R/o. Q.No: ST2-2044, 8 ఇంక్లైన్ కాలనీ, మం: రామగుండం, జి: పెద్దపల్లి, TG అను నా యొక్క పేరు ఇక నుండి **సందినేని మహేందర్** S/o. **కొమురయ్య** అని తెలంగాణ రాజప్రతం (No: 214) ద్వారా మార్చబడింది.

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పల్లె దవాఖానల్లో హెచ్ఐవీ పరీక్షలు

పెద్దపల్లి, ఆగస్టు30: పల్లె దవాఖానల్లో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో కే ప్రమోద్ కుమార్ తెలిపారు. హెచ్ఐవీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే విధారంపూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం(పల్లెదవాఖాన)లోని ఎంఎల్‌హెచ్‌పీలకు కలెక్టరేట్‌లో శుక్రవారం ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం(పల్లెదవాఖాన)లో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలకు హెచ్ఐవీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే విధానంపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. జిల్లాలోని వివిధ గల ఐసీటీసీ కేంద్రంలతో పాటు పల్లె దవాఖానలో కూడా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమములో ఏడీపీ హెచ్‌వో డాక్టర్ జీ అన్నప్రసన్న కుమారి, సుధాకర్ రెడ్డి, కే సురెందర్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్, కట్కూరి శంకర్, సత్యానందం, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్షిత తాగు నీరు సరఫరాకు చర్యలు

పెద్దపల్లి, ఆగస్టు30: జిల్లాలోని ప్రతి ఇంటికి తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ రాములు సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మిషన్ భగీరథ కార్యాలయంలో ఇంట్రా, గ్రిడ్ ఈఈలు, డీఈఈ, ఏఈఈలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు, పెండింగ్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటీ సురక్షిత తాగునీరు అందించటమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వాటర్ పైప్‌లీకేజీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కలుషిత నీరు సరఫరా కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, గ్రిడ్ ఈఈ పూర్ణ చందర్, డీఈఈలు సతీష్, రాజ్‌కుమార్, సునీల్, అనిల్, ప్రసాద్, ఏఈఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

వేద పాఠశాల ఆచార్యునికి అవార్డు

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు30: కాల్వశ్రీరాంపూర్ లోని జగత్ మహామునీశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వేదపాఠశాల ప్రధానాచార్యుడు తిప్పర్తి సత్యాచార్యకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేద విద్యా సామ్రాట్ బిరుదు ప్రదానం చేసింది. గొల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తిప్పర్తి సత్యాచార్యులు వేద పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ, ఎంతో మంది విద్యార్థులకు జ్యోతి ష్యం నేర్పిస్తున్నారు. వారి సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డు తెలుగు సంస్కృతీ సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో వేద విద్యా సామ్రాట్ బిరుదు ఇచ్చా రు. వేద పాఠశాల వ్యవస్థాపకులు జగత్ మహామునీశ్వరస్వామి ఆశ్రమపీఠాధిపతులు బసవత్తుల రాజమౌళీశ్వరస్వామి చేతుల మీదుగా సత్యాచార్యకు బిరుదును అందజేసి, సత్కరించారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

● బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి

జ్యోతినగర్, ఆగస్టు 30: సమాజాభివృద్ధిలో విద్యార్థులదే తొలిమెట్టని,ఇప్పటి నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని మాజీ జడ్పీటీసీ, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. ఎన్టీపీసీ కృష్ణనగర్‌లోని బచ్‌పన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఇన్వెస్టిచర్ వేడుకల్లో ఆమె ప్రసంగించారు. నాయకత్వ లక్షణాలతో సమాజంలో ఉన్నత పౌరులుగా గుర్తింపు పొందుతారని పేర్కొన్నారు. ఎన్నికైన కెప్టెన్‌లు, వైస్ కెప్టెన్ లీడర్స్ అందరూ మిగతా విద్యార్థులకు రోల్ మోడల్‌గా నిలవాలన్నారు. అనంతరం ఎన్నికైన లీడర్స్ స్క